




# మన మాట

ప్రతి పదం ప్రజల పక్షం

TELANAGANA సంపుటి 7 సంచిక 21

S tv SANDESH

ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

సోమవారం | 2 జూన్ | 2025 | పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


నాలుగు కోట్ల
పిడికిళ్ల పోరాట ఫలితం

కోట్లాది గుండెల్లో రగిలిన
పౌరుషాగ్ని తెచ్చిన విప్లవం

దశాబ్ధాల నాటి తెలంగాణా బిడ్డల
ఆకాంక్షలు నెరవేరిన తరుణం

అమర వీరుల ప్రాణత్యాగాలతో...
నిరంకుశ పాలకుల మెడలు వంచి
సాగించిన ఉద్యమం





# జై తెలంగాణ.. జై జై తెలంగాణ

కోటి రతనాల వీణ విజయ గర్వంతో మెరిసిన తరుణాన..!



జై అణువణువూ గర్వంతో..ఆనందంతో ఉప్పొంగిన విజయోత్సవం ...తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం. జూన్ 2. మర్చిపోగలమా ఆ విజయానందాన్ని. ఏళ్ల తరబడి తెలంగాణా ప్రజల ఆకాంక్షలను..ఆలోచనలను ఉక్కుపాదంతో తొక్కిపెట్టి న దురహంకారపు అధికారాన్ని తుత్తునియలు చేసి కోట్లాది మంది తెలంగాణా ఇళ్లల్లో పండగ ఆవిష్కరించుకుని సంబురాలతో ఆనందోత్సాహాలతో కదం తొక్కిన తెలంగాణా పెద్ద పండగ..నాలుగు కోట్ల మంది తెలంగాణా పౌరుల జీవితాల్లో జీవితకాలపు వెన్నెల్లు కాయించిన మధుర క్షణాలను మర్చిపోగల మా?ఎన్ని పోరాటాలు? ఎన్ని ప్రాణత్యాగాలు? ఎన్ని నెత్తుటి గాయాలు? ఇంకెన్ని ఘోరమైన అవమానాలు?వెటకారాలు? తొలిదశ ఉద్యమంలో వందలాది ప్రాణ త్యాగాలే ఉద్యమానికి పునాది అయ్యాయి. మలి దశ ఉద్యమానికి కావల్సిన ధైర్యాన్ని..తెగువనూ ఆ పునాదే ఇచ్చింది. మరి మలిదశ ఉద్యమం ఏమన్నా తక్కువదా? రాజకీయ పార్టీల కప్పదాటు వ్యవహారాలు..గోడమీది పిల్లి వాటం వ్యాఖ్యలు..గోముఖ వ్యాఘ్రాల ఉదార నటనలు..వెనకనుండి ఉద్యమాన్ని నీరుగార్చే కుట్రలు ఎలా మర్చిపోగలం?తర తరాల వివక్షనుండి ...దశాబ్ధాల తరబడి అణచివేత నుండి...ప్రభుత్వాల తర్వాత ప్రభుత్వాల దోపిడీ నుండి తెలంగాణాకు అసలు విముక్తి అన్నది ఉంటుందా? అన్న అనుమానం మనలో ఎవరికీ లేదు. కచ్చితంగా విజయం సాధిస్తామన్న నమ్మకమే ప్రతీ ఒక్కరిలో అగ్గిరవ్వ రాజేసింది. ఆరేళ్ల కుర్రాడి నుండి ఎనభై ఏళ్ల పండు ముదుసళ్ల వరకు కదన రంగంలో అందరూ కదం తొక్కారు. పదం పదం పాడి తెలంగాణా వ్యతిరేకుల గుండెల్లో వణుకు పుట్టించారు. తెలంగాణా ప్రజల ఆకాంక్షలతో రాజకీయపు క్రీడలు ఆడే రాక్షస రాజకీయుల ఆటకట్టించారు. సకల జనుల సమ్మెలు...వంటా వార్పులు..మిలియన్ మార్చ్ దూకుళ్లు..సబ్బండ వర్ణాల ప్రతిజ్ఞలు.. జాతీయ పార్టీలను దారికి తెచ్చి ఇతర ప్రాంతీయ పార్టీలను ఒప్పించి ప్రజాస్వామ్య బద్ధంగా సుదీర్ఘ పోరాటాల సాక్షిగా తెలంగాణా రాష్ట్రాన్ని సాధించుకున్నాం.తొలి దశ ఉద్యమం ఓ అద్భుత చరిత్ర. మలి దశ ఉద్యమం మర్చిపోలేని మహా సంగ్రామం. ఈ ఉద్యమానికి శంఖారావం పూరించి 14ఏళ్ల పాటు ఉద్యమాన్ని ముందుండీ నడిపించిన కల్వకుంట్ల చంద్రశేఖరరావు.. తెలంగాణాను ప్రకటించిన యూపీయే ప్రభుత్వం..పార్లమెంటులో తెలంగాణా బిల్లు ఆమోదానికి మద్దతు తెలిపిన భారతీయ జనతా పార్టీతో పాటు తెలంగాణా సాధనలో తమదైన పాత్ర పోషించిన ప్రతీ రాజకీయ పార్టీ..ప్రతీ ప్రజాసంఘం.. మేథావులు.. కార్మికులు.. కర్షకులు.. జర్నలిస్టులు.. వివిధ రంగాల నిపుణులు..రక రకాల వృత్తికారులు ..అందరి సమైక్య పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని నిజం చేశాయి. ఈ పండగను ఏటా సెలబ్రేట్ చేసుకోవలసిందే. ప్రతీ హృదయం ఆనందంతో నిండిపోవలసిందే. మనసులు గర్వంతో ఆడాల్సిందే. చేయి చేయి కలిపి తెలంగాణా సత్తా చాటాల్సిందే.రాష్ట్రవ్యాప్తంగా ఊరూ వాడా తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ సంబురాలతో నిండిపోవాలి. తెలంగాణా మాత వదనంలో చిరునవ్వు తొణికిసలాడాలి. మన తెలంగాణా జెండా రెప రెప లాడుతూనే ఉండాలి.

జై తెలంగాణా...జై జై తెలంగాణా

అనిల్ కుమార్ కుంట, సందేశ్ మీడియా

## కోట్లాది గుండెల్ని ఒక్కటి చేసిన నాయకుడు...దశాబ్దాల ఆకాంక్షను నెరవేర్చిన ఉద్యమ ధీరుడు



వీరులు ఊరికే పుట్టరు. వాళ్ల కారణ జన్ములు. ఏదో ఒకటి సాధించడానికే పుడతారు. కేసీయార్ సార్ కూడా అంతే. కోట్లాది మంది తెలంగాణా ప్రజల దశాబ్ధాల నాటి కలను సాకారం చేయడం కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహానాయకుడు కేసీయార్. చాలా మంది తెలంగాణా రాజకీయ నేతలు తమ పదవులకోసం తెలంగాణా ఉద్యమాలను తాకట్టు పెట్టారు. కానీ కేసీయార్ దానికి పూర్తిగా విరుద్ధం. తెలంగాణా ఉద్యమం కోసం డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసి అధికారంలో ఉన్న పార్టీకి గుడ్ బై చెప్పి యుద్ధానికి శ్రీకారం చుట్టారు. అప్పుడు ఆయన ఒక్కడే. ఆయన ఒక్కో అడుగూ ముందుకు వేసే కొద్దీ వేలాది మంది వచ్చి ఉద్యమంలోకి ఉరికారు. ఒక్క నీటి బిందువే..చిన్న పాటి ఏరై సెలయేరై..కాలువగా మారి మహానదిగా విస్తరించి సముద్రమంత అయినట్లు కేసీయార్ ఉద్యమ స్ఫూర్తితో తెలంగాణా ఉద్యమం రోజు రోజుకీ బలోపేతమైంది. నాలాంటి వేలాది మందికి కర్తవ్యాన్ని బోధించింది ఆ ఉద్యమమే. తెలంగాణా రాష్ట్ర సమితి ఏర్పాటు చేసినపుడు ఇది కూడా ఏదో ఒక పార్టీలో కలిసిపోతుందని చాలా మంది వెటకారాలాడారు. కానీ ఏం జరిగింది? అలా నవ్విన పార్టీల మెడలు వంచి వారందరినీ తన దారికి తెచ్చుకుని అనుకున్న లక్ష్యాన్ని సాధించి తెలంగాణా కలను సాకారం చేశారు కేసీయార్. ఆ తర్వాత ఆయన్ను అపహాస్యం పాలు చేసిన రాజకీయ పార్టీలకు చుక్కలు చూపించారు. ఇపుడు బి.ఆర్.ఎస్. అంటేనే జాతీయ పార్టీలు సైతం వణుకుతున్నాయి. తెలంగాణా అవతరణ దినోత్సవం ప్రతీ తెలంగాణా ఇంట్లోనూ పెద్ద పండగే. ఇంతటి ఆనందాన్ని ఇంకేం పండగా ఇవ్వదు. జై తెలంగాణా.

శంభీపూర్ రాజు, బి.ఆర్.ఎస్.
మేడ్చల్ మల్కాజగిరి జిల్లా అధ్యక్షుడు

## తెలంగాణ అంటే కేసీయార్..కేసీయార్ అంటేనే తెలంగాణ
## మృత్యువు నోట్లో తలపెట్టి తెలంగాణా తెచ్చిన యోధుడు



తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తర్వాత దాన్ని తమ విజయంగా చెప్పుకోడానికి చాలా మంది ప్రయత్నించారు. కానీ నాలుగు కోట్ల మంది తెలంగాణా ప్రజలకు అది ఎవరి వల్ల వచ్చిందో పక్కాగా తెలుసు. చావు నోట్లో తల పెట్టి ప్రాణత్యాగాలకు సిద్ధపడి ఆమరణ దీక్షతో కేంద్రం దిగి వచ్చేలా చేసి వందేళ్ల పైబడిన చరిత్ర కలిగిన కాంగ్రెస్ మెడలు వంచింది ఎవరు? కేసీయార్ కాదా? అధికారంలో ఉన్న పార్టీకి రాజీనామా చేసి తన జాతి జనుల తరపున పోరాటానికి ముందుకు ఉరికిన వీరుడు కేసీయార్. పోరాటం ఎలా ఉండాలో చేసి చూపించిన నాయకుడు. ఏళ్ల తరబడి ఎలాంటి పదవుల్లోనూ లేకుండా ఉద్యమ వీరుడి పదవిలో ఉంటూ అధికారంలో ఉన్న వాళ్ల గుండెల్లో నిదురించిన వాడు. అందుకే జూన్ రెండు వస్తే తెలంగాణా అవతరణ దినోత్సవం జరుపుకునే ప్రతీ గుండెలోనూ కేసీయార్ రూపం కనిపిస్తుంది. కేసీయార్ పేరే రాష్ట్రమంతా మార్మోగుతుంది. కాంగ్రెస్ నేతలు అంటున్నారు తెలంగా ణా ఇచ్చింది మేమే అని. ఎం దుకు ఇచ్చారు? ఊరికే ఇచ్చారా? ఇచ్చే దుంటే తొలిదశ ఉద్యమంలోనే ఇవ్వాలి కదా. కేసీయార్ ఉద్యమం సెగలు కక్కింది కాబట్టే ఆ వేడిని తట్టుకోలేకనే గత్యంతరం లేక కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణా డిమాండ్ కు ఓకే అనక తప్పలేదు. కాంగ్రెస్ తెలంగాణా ఇవ్వలేదు. కేసీయార్ కొట్లాడి కాంగ్రెస్ నుండి తెలంగాణా తెచ్చారు.ఈ విషయం ప్రతీ ఒక్కరికీ తెలుసు కాబట్టే తొలి ఎన్నికల్లోనే కేసీయార్ ను ముఖ్యమంత్రిని చేసుకున్నారు. రెండో సారీ ఆయనకే పట్టం కట్టారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ మోసం చేసి గెలిచింది. వచ్చేది మళ్లీ కేసీయార్ ప్రభుత్వమే.

దాస్యం వినయ్ భాస్కర్,
బి.ఆర్.ఎస్. హనుమకొండ జిల్లా అధ్యక్షుడు





## సిపాయిల తిరుగుబాటు తొలిదశ ఉద్యమం అయితే మలి దశ ఉద్యమం కచ్చితంగా స్వతంత్ర పోరాటమే



తెలంగాణా అంటేనే పోరాటాల గడ్డ. ఎన్ని పోరాటాలు? ఎన్ని ఉద్యమాలు? ఎన్ని ప్రాణత్యాగాలు? ఎన్ని విజయాలు? 1857లో వచ్చిన సిపాయిల తిరుగుబాటు ను తెలంగాణా లో తొలిదశ ఉద్యమంతో పోల్చవచ్చు. ఆ ఉద్యమంతోనే తెలంగాణా ఉద్యమకారుల్లో ఒక నమ్మకం కలిగింది. పోరాడితేనే అనుకున్నది సాధించగలుగుతా మన్న ఆశ అప్పుడే పుట్టింది. ఆ తర్వాత తెలంగాణా కోసం ఉద్యమాలు జరగలేదని కాదు. చాలా ఉద్యమాలను కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్సే అణచివేసింది. ప్రలోభాలతో. .పదవులతో ఉద్యమ నేతలను కొనేసింది. అందుకే మలిదశ ఉద్యమం వచ్చింది. ఈ సారి వచ్చింది మామూలు నాయకుడు కాదు. కొదమ సింహం. ఈ సింహం అమ్ముడు పోయేది కాదు. పంజా విసిరి వేటాడే దూకుడు దీని సొంతం. అందుకే మలి దశ ఉద్యాన్ని కాంగ్రెస్ ఏమీ చేయలేకపోయింది. కేసీయార్ కాకుండా ఇంకెవరు ఈ ఉద్యమానికి నాయకత్వం వహించినా కాంగ్రెస్ కొనగలిగేదేమో తెలీదు. కేసీయార్ ఉండబట్టే కాంగ్రెస్ ఆటలు సాగలేదని నేను నమ్ముతాను. కేవలం కేసీయార్ పోరాట పటిమతోనే నాలుగు కోట్ల మంది తెలంగాణా ప్రజల పౌరుషంతోనే వారి త్యాగాలతోనే.. అమర వీరుల వీరోచిత పోరాటాలతోనే తెలంగాణా తెచ్చుకోగలిగాం. దేశచరిత్రలోనే ఇదొక మహోన్నత పోరాటం. తిరుగులేని ప్రజా విజయం. భారత దేశ చరిత్రలోనే ఇదొక అద్భుత ఘట్టం. దీనికి నేను కూడా సాక్షిగా ఉండడం నా అదృష్టంగా భావిస్తున్నాను. జై తెలంగాణా. జై కేసీయార్.

కోరుకంటి చందర్, బి.ఆర్.ఎస్. పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు




## ఉద్యమ సూర్యుడు అతడే తెలంగానా జాతి పిత అతనే



తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవం అంటేనే ఒళ్లు ఒక్కసారిగా విజయ గర్వంతో ఉప్పొంగుతుంది. తొలిదశ ఉద్యమం గురించి పెద్దల ద్వారానే తెలుసుకున్నాను. కానీ మలి దశ తెలంగాణా ఉద్యమం లో నేను కూడా భాగస్వామి కావడం ఓ సైనికుణ్ని కావడం జీవితంలో మర్చిపోలేనిది. మలి దశ ఉద్యమ సూర్యుడు నిస్సందేహంగా కేసీయారే. సొంత రాష్ట్రం కోసం పదవులను తృణ ప్రాయంగా వదులుకుని కేంద్రంలోనూ..రాష్ట్రంలోనూ బలంగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలకు ఎదురొడ్డి మహాపోరాటం చేసిన యోధుడు కేసీయార్ సారే. ఉద్యమం మొదట్లో అందరూ ఏమన్నారు? ఒక్కోడు ఏం చేస్తాడు ఏం తెస్తాడు? నాలుగు రోజులు ఉద్యమించి అయిదో రోజు ఊరుకుంటాడు అన్నారు. అలాంటి దురహంకారపు నేతల అంచనాలు తల్లకిందులు చేస్తూ కేసీయార్ భీకర పోరాటమే చేశారు. యువతను ఉద్యమంలోకి తీసుకు వచ్చారు. అందరిలోనూ స్ఫూర్తిని నింపారు. చైతన్య వంతుల్ని చేశారు. గుండెల్లో అగ్గి రగిలించారు. మహా యుద్ధంలో అందరినీ ఆయుధాలుగా మలిచారు. అందరూ కలిసి కేసీయార్ అడుగు జాడల్లో అడుగులు వేశాం కాబట్టే తెలంగాణా తెచ్చుకున్నాం. అలా తెచ్చుకున్న తెలంగాణాను పదేళ్ల పాటు ప్రగతి పథంలో పరుగులు పెట్టించిన దార్శనికుడు కేసీయారే. అయితే గత ఎన్నికల్లో కాంగ్రెస్ మాయమాటలు నమ్మి తెలంగాణా ప్రజలు మోసపోయారు. ఇపుడు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణాను ఆగమాగం చేస్తోంది. కేసీయార్ సాధించిన ప్రగతి గాడి తప్పుతోంది. ఇదే నాకు బాధగా ఉంది. మళ్లీ నా తెలంగాణా అభివృద్ధి పథంలో పరుగులు పెట్టాలి. పెడుతుంది. మళ్లీ కేసీయారే రాష్ట్రానికి దిక్కు. అందుకే తెలంగాణా ప్రజలు ఆయన్ను తెలంగాణా జాతిపిత గా భావిస్తున్నారు.

కేపీ.వివేకానంద గౌడ్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే
అసెంబ్లీలో బి.ఆర్.ఎస్. విప్



